**తేది : 01.04.2019**

**సమానత్వం కలిగిన, వైవిధ్యభరితమైన భారతదేశం కోసం ఓటువేద్దాం. విద్వేషపూరిత రాజకీయాలకు వ్యతిరేకంగా ఓటువేద్దాం.**

త్వరలో జరగనున్న ఎన్నికలు ఈదేశం ఎటువైపు పోనున్నదో నిర్ణయిస్తాయి. ఈ దేశంలోని పౌరులందరకీ రాజ్యాంగం సమాన హక్కుల్ని గ్యారెంటీ చేసింది. మనకు నచ్చిన ఆహారాన్ని తీసుకోగలిగే స్వేచ్ఛ, ఆరాధనా స్వేచ్ఛ, నచ్చిన రీతిలో బతికే స్వేచ్ఛ, భావప్రకటనా స్వేచ్ఛ, అభ్యంతరం తెలిపే స్వేచ్ఛ, రాజ్యాంగం మనకు కల్పించింది. కాని గత కొన్ని సంవత్సరాలుగా ఈ దేశపౌరులు మత, కుల, లైంగిక, జాతి, ప్రాంతీయ పరంగా వివక్షకు గురవుతున్నారు; దాడులనెదుర్కుంటున్నారు; మూకుమ్మడి దాడుల్లో హత్యలకు గురవుతున్నారు. విద్వేషపూరిత రాజకీయాలు ఈ దేశాన్ని నిలువునా చీలుస్తున్నాయి. భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి; రోజురోజుకూ మరింత ఎక్కువమంది దేశంలో పూర్తిస్థాయి పౌరులుగా జీవించలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. రచయితలను, కళాకారులను, చలనచిత్ర నిర్మాతలను, సంగీత కారులను, ఇతర సాంస్కృతికరంగ వ్యక్తులను వేటాడి వేధించి, బెదిరించి, నిషేధాలు విధించి ఇబ్బందులు పెడుతున్నారు. అధికారంలో ఉన్నవారిని ఎవరైనా నిలదీస్తే, ప్రశ్నిస్తే, వారిని వేధించి,తప్పుడు కేసులు బనాయిస్తున్నారు.

మేమందరమూ ఈ పరిస్థితి మారాలని కోరుతున్నాం. హేతువాదులను, రచయితలను, కార్యకర్తలను హతమార్చే పరిస్థితులు, వేటాడే పరిస్థితులు పోవాలనుకుంటున్నాం. మహిళలపై, దళితులపై, ఆదివాసీలపై, మైనారిటీలపై మాటల ద్వారా గాని, చేతల ద్వారా గాని, హింసకు పూనుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాం. అందరికీ ఉద్యోగాలు, చదువు, విద్యా పరిశోధనావకాశాలు, ఆరోగ్యం, సమాన అవకాశాలు కల్పించేటందుకు అవసరమైన వనరులు, చర్యలు కావాలని కోరుకుంటున్నాం. మరీ ముఖ్యంగా మన దేశ ప్రజాస్వామ్యం, వైవిధ్యం పరిరక్షించబడాలని, మరింత పెంపొందాలని వాంఛిస్తున్నాం.

దీనిని మనం ఏవిధంగా సాధించాలి? అత్యవసరంగా కావల్సిన ఈ మార్పును ఎలా తీసుకురావాలి? ఇందుకోసం మనం చేయవలసినవి చాలా ఉన్నాయి. ఐతే వాటిలో కీలకమైన మొదటి అడుగు ఒకటుంది.

మనం వెనువెంటనే వేయగలిగిన ఆ మొదటి అడుగు విద్వేష రాజకీయాలను మన ఓటుతో ఓడించడమే. ప్రజలమధ్య చీలికలను ఓడిద్దాం. అసమానతలను ఓడిద్దాం, హింస వ్యతిరేకంగా, బెదిరింపులకు వ్యతిరేకంగా, నిషేధాలకు వ్యతిరేకంగా ఓటువేద్దాం. రాజ్యాంగం మనకు ఇచ్చిన హామీలనన్నింటికీ తిరిగి జీవం పోయాలంటే ఇలా ఓటు చేయడమే మార్గం. అందుకే వైవిధ్యభరితమైన, సమానత్వం కలిగిన భారతదేశం కోసం ఓటు వేయాలని మేం పౌరులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం.